
# నవభూమి నల్లగొండ

అనుబంధం

06 ఏప్రిల్,2025 ఆదివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in

దళిత సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో

# జాగ్జీవన్ రామ్ జయంతి






**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 5:-** మిర్యాలగూడ పట్టణం రామచంద్రగూడెం వై జంక్షన్ వద్ద మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సభ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వస్కుల మట్టయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత హక్కుల పోరాట యోధుడు అన్నారు అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళితుల చిహ్నాం జగ్జీవన్ రామ్ అన్నారు. పాఠశాల విద్య కొనసాగుతున్నప్పుడు, విశ్వవిద్యాలయంలో జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొన్నారని సమాజంలో ఒక వర్గంపై జరుగుతున్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసన తెలపడానికి ఆయనకు ప్రేరేపన వచ్చిందన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి షెడ్యూల్డ్ కులాలను ఆయన సంఘటితం చేశారన్నారు. సామాజిక సమానత్వంపై అందరిని చైతన్య పర్చారు బీహార్ రాష్ట్రంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన జగ్జీవన్ రాం దేశానికి ఆదర్శ నాయకుడిగా ప్రతి సంవత్సరం తలుచుకుంటున్నామని ఆయన అడుగుజాడల్లో దళిత బహుజనలంతా పోరాడాలని పిలుపునిచారు కార్యక్రమంలో డాక్టర్ జే.రాజు, ముండ్లగిరి కాంతయ్య, ఉబ్బపల్లి కాశయ్య, తలకొప్పుల సైదులు, మచ్చ ఏడుకొండలు, పుట్టల దినేష్, మల్లయ్య, దైద శ్రీను, బొప్పాని నాగేష్, మంగళగిరి అంజి, నల్లగంతుల నాగభూషణం, మడుపు శ్రీను, మాడుగుల శ్రీను వస్కుల భరత్ గూడపూరి శ్రీనివాస్ జయరాజు, పోతుగంటి కాశి, రెమడల క్రాంతి, ఈశ్వరచారి, రవీందర్ నాయక్, మల్లేష్, రవీందర్, దైద రవి, మోహన్ నాయక్, కార్తీక్, కిరణ్, వెంకన్న, వీరయ్య పాల్గొన్నారు

## మహా నేత బాబు జగ్జీవన్ రాంకు ఘననివాళులర్పించిన ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ





మిల్లుల వద్ద ధాన్యం కొనుగోలులో

# రైతులను ఇబ్బంది పెట్టవద్దు

- మిల్లు సామర్థ్యంలో 50 శాతం పైన ధాన్యం కొనాల్సిందే
- కాంటాలలో ధాన్యానికి వ్యత్యాసం రావద్దు
- సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 5:-** రైస్ మిల్లుల వద్ద రైతులు ఆందోళనకు దిగకుండా, రైతులకు, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా రైస్ మిలర్స్ ధాన్యం కొనుగోలు చేయాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామనీ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మిల్లర్ల, రైతు సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధర రూ. 2,300లు చెల్లించాలని ఆయన కోరారు. ఆ ధాన్యం, ఈ ధాన్యం అంటూ ధర విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన తెలిపారు. మిల్లర్లు అన్ని రకాల ధాన్యంతో పాటు హెచ్ఎంటి ధాన్యాన్ని తప్పనిసరిగా కొనుగోలు చేయాలన్నారు. రైస్ మిల్లుల వద్ద వేయింగ్ మిషన్లలో ధాన్యం వ్యత్యాసం వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎట్టి పరిస్థితులలో వేయింగ్ మిషన్లు వ్యత్యాసం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లుల వద్ద ధాన్యం ట్రాక్టర్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా మిల్లు యజమానులు తమ టార్గెట్ (కెపాసిటీ) కు మించి వచ్చిన ధాన్యం ట్రాక్టర్ల లోడును సమీపంలోని మిల్లులకు పంపాలన్నారు. మిల్లుల వద్ద కెపాసిటీ మించి దాన్యం లోడ్లలతో వస్తున్నందున రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లుల వారిగా టోకెన్లు ఆయా తేదీల్లో ఇవ్వాలన్నారు. ప్రతి రైస్ మిల్లు సామర్థ్యంలో 50 శాతం తప్పనిసరిగా ప్రతిరోజు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొన్న మిల్లర్లు రైతులకు త్వరితగతిన డబ్బులు చెల్లించాలన్నారు. వేసవి కాలం ఉన్నందున రైస్ మిల్లుల వద్ద మంచి నీటి సౌకర్యం, నీడ కల్పించాలన్నారు. సమావేశంలో తహసిల్దార్లు ఎన్.హరిబాబు, సురేష్, జవహర్ లాల్, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ఎండి.జావిద్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఘంట సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.వెంకటరమణ చౌదరి బాబి, బండారు కుశలయ్య, గుడిపాటి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్‌కు ఘననివాళి



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**గరిడేపల్లి నవభూమి** యాసంగి పంట వరి కోతలు ముమ్మరంగా కోస్తున్నప్పటికీ ప్రభుత్వం నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం బాధాకరం రైతు సంఘం జిల్లా నాయకులు ఎడ్ల అంజన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గరిడేపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు నేరుగా ధాన్యాన్ని కోసి ట్రాక్టర్ బోరంలో రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. రైస్ మిల్లర్లు అంతా సిండికేట్ గా ఏర్పడి ఏదో ఒక సాకు చూపి ధాన్యం ధర తగ్గిస్తూ రైతులను నిలువెత్తున మోసం చేస్తున్నారు. ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో త్రిపురం సుధాకర్ రెడ్డి. వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, సోమయ్య, నాగయ్య, పుల్లయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

# పేదల పెన్నిధి బాబు జగజ్జీవన్ రామ్

## పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**గరిడేపల్లి** మండలం కాచవారిగూడెంలో సువిశాల భారతదేశంలో నిరుపేదల పాలిట పెన్నిధి బాబు జగజ్జీవన్ రామ్ అని కాచవారిగూడెం గ్రామ కార్యదర్శి సతీష్ అన్నారు. శనివారం కాచవారిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం లో బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పలువురుపూల మాలలువేసి ఘనంగానివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అరవింద మాత జాతరను సందర్శించిన బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి



**గరిడేపల్లి నవభూమి:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల్ గడ్డిపల్లి గ్రామంలో అరవిందమాత జాతరలో బీజేపీ ఓబీసీ మోర్చా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు సమక్షములో బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు గౌరవ చల్లా శ్రీలతారెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి కబాడి కోలాటములు వాలీబాల్ ప్రభ బండ్లను తిలకించి అరవింద మాత టెంపులు ను దర్శించుకొన్నారు

ఇట్టి కార్యక్రమములో పాల్గొన్నవారు మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు రామినేని బిక్షమయ్య బాల వెంకటేశ్వర్లు మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు పెన్పహాడ్ మండల్ మధు అధ్యక్షులు చిత్తలూరి సోమయ్య నాగిరెడ్డి కంపాటి రాజు రామినేని సోమయ్య మరి కొందరు ఇట్టి కార్యక్రమములో పాల్గొన్నారు

## మహా నేత బాబు జగ్జీవన్ రాంకు

# ఘననివాళులర్పించిన ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 4:-** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అతి చిన్న వయసులో కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఏకైక వ్యక్తి మాత్రమే కాదనీ 35 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎక్కువ కాలం మంత్రి పదవి చేసిన ఏకైక నాయకుడు కూడా వారేనని అన్నారు.ఆనాటి స్వతంత్ర ఉద్యమం నుంచి వారు నిత్యం బడుగు, బలహీన వర్గాల తరపున పోరాడుతూ ఎంతో మందికి స్ఫూర్తినిచ్చారు. దాదాపు 45 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి తమ సేవలు అందించి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులయ్యారని అన్నారు.అలాంటి మహనీయుని జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెసు నాయకులు చిరుమరి కృష్ణయ్య, సయ్యద్ మహబూబ్ ఆలీ, పొదిల శ్రీనివాస్, నూకల వేణుగోపాల్రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు, బెజ్జం





సాయి, డి. రవితేజ, నాగునాయక్, సిద్ధునాయక్, పోకల వెంకటేశ్వర్లు, ఉబ్బపల్లి కాశయ్య, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, జలంధర్ రెడ్డి, షేక్ అబ్దుల్లా, గాజుల శ్రీనివాస్, అమృతారెడ్డి పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్‌కు ఘననివాళి

◆ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న..

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 05** సామాజిక న్యాయం మేతన ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు.పురపాలక కేంద్రంలో శనివారం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పట్టణ జగ్జీవన్ రామ్ యువజన సంఘం తో పాటు వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రమటానికి ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల విపక్ష, బలహీన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం గా పనిచేసిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామని ఆయన తెలిపారు. ఆయన చూపిన ఆశయసాధనలో ప్రతి ఒక్కరం ముందుండి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, రాష్ట్ర నాయకులు నల్ల లక్ష్మణ్, జగ్జీవన్ రామ్ యువజన సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పో త గల దానయ్య, గౌరవ అధ్యక్షులు పెద్దల దానయ్య, నాయకుడు కొండమడుగు రాజు, కొండమడుగు ఎల్ల స్వామి, చెరుకు నరేష్, కరగల్ల కుమార్, పెద్దల శ్రీను, జగ్జీవన్ రావ్ యువజన సంఘం అధ్యక్షుడు పోతగల సతీష్, ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, ప్రధాన





కార్యదర్శి గ్యార సందీప్, సహాయ కార్యదర్శి పోతగల నరేందర్, పెద్దల శివకుమార్, కోశాధికారి సురేష్, సంస్కృతి కార్యదర్శి నల్ల శ్యామ్, కొమ్ము గణేష్, క్రీడల కార్యదర్శి పెద్దల భానుచందర్, మాజీ అధ్యక్షులు పోతగల బాలరాజు, జోగు బాలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధనార్జనే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన : గొంగిడి మహేందర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, నవభూమి** : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధనార్జనే ధ్యేయంగా పాలన సాగిస్తుందని ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 60 మద్యం దుకాణాలను ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా మద్యాన్ని ఏరులై పారించేలా చేస్తూ, తద్వారా ఎక్సైజ్ ఆదాయం దండుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు దుయ్యబట్టారు. గ్రామ గ్రామాల్లో బెల్ట్ షాపులు తెరిచే ఉంటాయని ఎక్సైజ్ శాఖ అధికారులు బాహాటంగానే చెప్పడం దారుణమని ఆయన మండిపడ్డారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వివిధ మండలాధ్యక్షులు, యువజన విభాగం, విద్యార్థి, సోషల్ మీడియా ముఖ్య నాయకులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. "మళ్లీ కేసీఆర్ సర్కారే రావాలంటూ, ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అధ్వర్యంలో గజ్వేల్ నియోజక వర్గంలోని మర్కూక్ దేవస్థానం వరకు చేబట్టిన పాదయాత్రపై ఆయా నాయకుల అభిప్రాయాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండ్రోజుల్లో పాదయాత్ర తేదీని ప్రకటిస్తామని తెలిపారు. పాదయాత్రలో సుమారు 1,000 మంది పాల్గొనే విధంగా చేపట్టాల్సిన విధివిధానాలను వివరించారు. ఒక్కో మండలంలో 200 నుంచి 250 మంది మించకుండా యవత, విద్యార్థి, సోషల్ మీడియా ప్రతినిధులు పాదయాత్రలో పాల్గొనాలన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం జయంతి



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 5:-** మిర్యాలగూడ సిపిఐ కార్యాలయంలో శనివారం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న మిర్యాలగూడ, వేములపల్లి,, దామరచర్ల సిపిఐ మండలాల కార్యదర్శులు ఎండి.సయీద్, జిల్లా యాదగిరి, ధీరావత్ లింగానాయక్, డి హెచ్పి నాయకులు సైదులు ఘనంగా నివాళులర్పించారు. దళితుల అభ్యుదయానికి నిరంతరం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త ఉప ప్రధానిగా ఉంటూ దళితుల హక్కుల కోసం గొప్ప సంస్కరణలు తీసుకుని వచ్చి వారికి ఫలాలు అందించిన మహానీయుడని ఆయన ఆశయాల కోసం నిరంతరం పని చేయాలని అప్పుడే నిజమైన నివాళులు అర్పించినట్లు ఉంటుందన్నారు.

## భారత మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్ రామ్‌కు ఘననివాళి



**గరిడేపల్లి నవభూమి** భారతదేశ మాజీ ఉప ప్రధాని భారత దేశంలో హరిత విప్లవం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బాబు జగజీవన్ జయంతి ఉత్సవాలు గరిడేపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా డిసిసిబి మాజీ డైరెక్టర్ సింగల్ విండో మాజీ చైర్మన్ బండా నర్సిరెడ్డి మాట్లాడుతూ జగజీవన్ రామ్ తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల కోసం అంకితం చేశారని స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడాలని పేర్కొన్నారు ఆయన చేసిన కృషివల్లే ఈనాడు భారతదేశం ఆహార ధాన్యాలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని స్పందింది ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుందని 1971 భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత గెలుపులో రక్షణ శాఖ మంత్రిగా బాబు జగజీవన్ కృషి ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో. గరిడేపల్లి మాజీ సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నారాయణ సభాధ్యక్షులు ఎస్సీ వెల్ఫేర్ మండల అధ్యక్షులు పిట్ట బాబు బీసీ గురుకుల ( అవంతిపురం) ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ జై భీమ్ షెడ్యూల్ కులాల్లో డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శిలు కొత్తపల్లి రవి నకరికంటి రవి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీను సోషల్ వర్కర్ బరిగల విజయకుమార్ ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి సాగర్ బుడిగ వెంకన్న ఎం నరేష్ మచ విష్ణు వేణు పుల్లయ్య రమేష్ సైదులు ప్రైవేట్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు



### అన్నదాతలకు సూర్యతేజ రైస్ ఇండస్ట్రీస్

# నిత్యం అన్నప్రసాద వితరణ

- రైస్ మిల్లర్లు మురళి అడుగుజాడల్లో నడవాలి..రైతు సంఘనేతలు

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 5:-** ఆరుగాలం కష్టపడి పండించిన అన్నదాత ధాన్యాన్ని అమ్మే సమయంలో మెరుగైన సౌకర్యాలు, తమ వంతు చేయూత అందించేందుకు గాను మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామ శివారులోనీ సూర్యతేజ రా అండ్ బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం జయిని మురళి ఆధ్వర్యంలో మిల్లుకు ధాన్యం తీసుకొచ్చిన అన్నదాతలకు గత 15 రోజులుగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టించి పండించిన రైతులకు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకోని తాగునీటి, అన్నవితరణ గత కొన్నేండ్లుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సీజన్ లో రైతులకు ఇబ్బంది కలగకుండా పలు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆ దిశగా దేశానికి అన్నం పెట్టే రైతులను ఆదుకోవడంలో ముందుండాలన్నారు. జయిని మురళిని స్ఫూర్తిగా తీసుకొని శెట్టిపాలెం, అవంతిపురం, గూడూరు, సాగర్ రోడ్డు, శ్రీనివాస్ నగర్ లలోని రైస్ మిల్లుల యాజమాన్యాలు ఇదే తరహాలో రైతులకు అన్న వితరణ నిర్వహించాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. కార్యక్రమంలో మిల్లర్లు పైడిమర్రి రంగనాథ్, పైడిమర్రి సురేష్, జయిని ప్రకాశ్, సతీష్, శ్రీరాంరెడ్డి, విజయ్రెడ్డి పాల్గొన్నారు.



# మద్దతు ధరకు వరి కొనని మిల్లర్లు

- నష్ట పోతున్న రైతులు పట్టించుకొని అధికారులు
- వరి రైతుల కష్టాలకు న్యాయం ఎప్పుడూ?
- సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్


**మిర్యాలగూడ ఏప్రిల్ 5:-** రైతులు రక్తం చిందించి పండించిన వరిధాన్యం కనీస మద్దతు ధర (ఎంఎస్పి)కు మించి అమ్ముకోవాల్సిన స్థితిలో ఉండగా, మిల్లర్లు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్ అన్నారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ రైతులు గింజగింజను పండించిన వరికి సరైన ధర రాకపోవడం సంబంధిత అధికారులు ఈ అంశాన్ని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని, కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు అయ్యేలా చూడాలని పేర్కొన్నారు.రైతులు పండించే వరికి మద్దత్తు ధర కంటే అదనంగా అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇచ్చి వ్యవసాయన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.రైతన్నకు న్యాయం చెయ్యడమే నిజమైన అభివృద్ధి అన్నారు. రైతు కష్టం వృధా కాకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పెట్టుబడి పెట్టి, కష్టించి పండించిన పంటను తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని, ఆర్థిక స్థితిని దెబ్బతీస్తోందన్నారు.అధికారులు పరిస్థితిని పట్టించుకోవడంలో విఫలమైనారన్నారు. ప్రభుత్వం, వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే సమస్య మరింత తీవ్రమవుతుందని, రైతులు సంఘటితంగా నిలబడి ధరపై నీఖరమైన పోరాటం చేసే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.




### మోహన్‌రెడ్డి సేవలు

# మరువలేనివి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**వలిగొండ, నవభూమి** : దివంగత రిటైర్డ్ ఎస్ఈ గూడూరు మోహన్‌రెడ్డి సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. వలిగొండ మండలంలోని ఎదుళ్లగూడెం గ్రామానికి చెందిన గూడూరు మోహన్‌రెడ్డి సంతాప సభ శనివారం నిర్వహించారు. సంతాప సభకు ఎమ్మెల్సీ కవిత హాజరై మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోహన్ రెడ్డి రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని, శ్రీ వేంకటేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా ఎదుళ్లగూడెం గ్రామ పరిధిలో సుమారు 600 ఎకరాల భూమికి సాగునీరు అందించేందుకు ఎత్తిపోతల పథక రూపకల్పనకు ఆయన చేసిన కృషి మరువలేనిది అని కొనియాడారు.వక్ఫ్ బోర్డు బిల్లుతో ముస్లింలకు అన్యాయం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లుతో సుమారు 30 కోట్ల మంది ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ముస్లింలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలెవరూ వక్ఫ్ బోర్డు బిల్లు చర్చలో పాల్గొనలేదన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి ముస్లింలపై కపట ప్రేమ నటిస్తుందని విమర్శించారు. అనంతరం టేకులసోమారం గ్రామ పరిధిలోని పడమటి జంగారెడ్డిలో ఎండిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆమె పరిశీలించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు విపత్తు కాదని కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువుతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఎదుళ్లగూడెం గ్రామ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర ఎత్తిపోతల పథకాన్ని సందర్శించి గూడూరి మోహన్ రెడ్డి ఎత్తిపోతల పథకానికి అందించిన సేవలలను ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, నాయకులు పడమటి మమతా నరేందర్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, రిటైర్డ్ వ్యవసాయ శాఖ అధికారులు శ్యామ్ సుందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సత్తిరెడ్డి, బడుగు సత్యనారాయణ, బోడపట్ల జాన్ రెడ్డి, దాన్ రెడ్డి పాల్గొన్నారు.



# కోదాడలో రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

## శ్రీ కోదండ రామాలయ కళ్యాణ ప్రాంగణంలో రాములోరి కళ్యాణం నేడే





**కోదాడ ఏప్రిల్ 5 (నవభూమి ప్రతినిధి)** నేడు కోదాడ పట్టణంలో ప్రధాన దేవాలయమైన శ్రీ కోదండ రామ స్వామి వారి దేవస్థానము శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబయింది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కోదండ రామాలయ కళ్యాణ ప్రాంగణము నందు లోక కళ్యాణం కొరకు ప్రతి సంవత్సరము జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం జరుపటకు ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగయ్య నాలుగవ తరమైన నాగుబండి రఘురామ్, సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తుల కొరకు నీడ పందిళ్లు, చల్లని తాగునీరు, పానకము, తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించవలసిందిగా కోరారు. కాగా ఇట్టి ఏర్పాట్లకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ సిబ్బందికి,నిర్వాహకులకు ఆలయ ధర్మకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ ఏప్రిల్ 5 (నవభూమి ప్రతినిధి)** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ, ఆర్డీవో సూర్యనారాయణ లు అన్నారు. శనివారం కోదాడ పిఏసిఎస్ పరిధిలోని తమ్మర, తొగర్రాయి గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.. దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, సామినేని నరేష్, ఇర్ల సీతారాం రెడ్డి, అమర నాయిని వెంకటేశ్వరరావు, బుడిగం నరేష్, కమతం వెంకటయ్య, ప్రభాకర్, మదన్, వెంకటయ్య, సీఈవో మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు



**గరిడేపల్లి - నవభూమి** ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని వెలిదండ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గండు రాంబాబు ట్రాక్టర్ ద్వారా పొలంలోకి మట్టితోలుతో టాక్టర్స్ రివర్ చేస్తుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ లేవడంతో పల్టీ కొట్టడంతో డాక్టర్ కింద పడడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. గ్రామస్తుల సహాయంతో ట్రాక్టర్ కింద నుండి రాంబాబును బయటకు లాగి 108 వాహనంలో హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు

# చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రాపోలు వేణు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 05** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది విధులు నిర్వహిస్తూ రాపోలు వేణు ఇటీవల చౌటుప్పల్ లో నిర్వహించిన బార్ అసోసియేషన్ లో జరిగినఎన్నికలలో ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 5:-** మిర్యాలగూడ మండలం, పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సబ్ కలెక్టరేట్ లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు హరిబాబు, సురేష్, జవహర్లాల్, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, సిబ్బంది మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, మునిసిపాలిటిలో కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న, ఆర్ఓ జి.జ్ఞానేశ్వరీ, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.







# సబ్ కలెక్టర్ అమిత్‌ను సత్కరించిన వైటిపిఎస్ ఉద్యోగాలు పొందిన భూ నిర్వాసితులు





**మిర్యాలగూడ నవభూమి, ఎప్రిల్ 5:-** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం దామరచర్ల మండలం వీర్లపాలెంలోనీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల్లో అర్హులైన 112 మందికి ఉద్యోగ నియామక పత్రాలు పొందిన యువకులు శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ను కలిసి బొకే అందించి స్వీట్ తినిపించి శాలువాలతో సన్మానం చేశారు. ఉద్యోగ నియామక పత్రాలను శుక్రవారం టిజిజెన్కో అందజేశారు.సబ్ కలెక్టర్ వారందరికీ ఉద్యోగాలు త్వరగా రావాలని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల్లో అర్హులైన 112 జాబితాను గతంలో టిజిజెన్కో, ప్రభుత్వానికి పంపారు.ఉద్యోగ పత్రాలు అందుకున్న వారందరు మాట్లాడుతూ సబ్-కలెక్టర్ తరచు జెన్కో ఉన్నతాధికారులకు లేఖలు రాసినందున ఉద్యోగాలు ఉద్యోగాలు వారందరు అన్నారు. సబ్ కలెక్టర్ కృషి వల్ల ఉద్యోగాలు వచ్చాయని వారు ఆనందం వ్యక్త పరచారు.

# ప్రధాని మోడీ పాలనలో ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థ చిన్నాభిన్నం

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 5:-** ప్రధాని మోడీ పాలనలో ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థ చిన్నాభిన్నమైందని వీక్షణం పత్రిక ఎడిటర్ వేణుగోపాల్ అన్నారు. డిటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాలులో జరిగిన డిటిఎఫ్ నేత, గణేష్, సతీమణి ప్రమీల ఉపాధ్యాయులుగా విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యాసదస్సులో ఆయన మాట్లాడుతూ ఒకే మతం, ఒకే జాతి, ఒకే విధానం, ఒకే ఎలక్షన్ అంటూ ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని, ప్రస్తుత వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. సదస్సులో డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. సోమయ్య, అధ్యాపక జ్వాల సంపాదకులు గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి వెంకులు, ఎండి ఖుర్షీద్ పాల్గొన్నారు.



